www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 192 | బుధవారం | 04 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### సిపిఎం జిల్లా మూడవ మహాసభలు విజయవంతం



7

## ఆకాశమే హద్దుగా

# ఎదగాలి





ఆకాశమే హద్దుగా ఎదిగే శక్తి మీ సొంతం - మంత్రి సీతక్క

**- రవీంద్ర భారతిలో ఘనంగా దివ్యంగుల దినోత్సవ వేడుకలు.. - ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి సీతక్క**

తొలిఅడుగు, హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు దివ్యాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, దివ్యాంగుల సాధికారత శాఖ జాయింట్ డైరెక్టర్ శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి వెలిగించి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలు నిర్వహించిన ముత్తి నేని వీరయ్య, అనిత రామచంద్రన్, శైలజ లకి అభినందనలు తెలిపారు. మనలో ఉన్న లోపాలను చూసి బాధపడొద్దు బాధను వదిలేసి ముందడుగు వేయాలి మీ ప్రతిభ చూస్తే మీరు సకలాంగులకు తక్కువేమీ కాదు.. చిన్న లోపాన్ని చూసుకుని మానసికంగా కుంగి పోవద్దు కాళ్లు చేతులు లేకున్నా.. నేడు మీ ప్రతిభను బయటికి తీసుకొచ్చారు, అదే 2

## పవర్ బ్యాంక్ కంపెనీలపై నిషేధం..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : గత కొద్ది సంవత్సరాలుగా చైనా కంపెనీలపై భారత్ కొరఢా ఝుళిపిస్తున్నది. 2020లో మొదలైన చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా భారత్ నాణ్యత లేని పవర్ బ్యాంకులు విక్రయిస్తున్న రెండు చైనా కంపెనీలపై చర్యలు చేపట్టింది. లిథియం బ్యాటరీలను దిగుమతి 2

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపులు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు హెచ్చరించి. దీంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. తాజ్ మహల్ వద్దకు బాంబ్ డిస్పోజల్ టీమ్‌లను, డాగ్ స్క్వాడ్స్‌ను రంగంలోకి దింపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. తాజ్ మహల్‌ను పేల్చివేస్తామని బెదిరింపు ఇ- 2

### బెయిలు వచ్చిన మరునాడే

## మంత్రి పదవా



తొలిఅడుగు, చెన్నై: నగదు మోసం కేసులో బెయిలుపై విడుదలైన మరునాడే మంత్రిగా బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని రాష్ట్ర మంత్రి సెంథిల్ బాలాజీని సుప్రీంకోర్టు నిలదీసింది. అసలు తమిళనాడులో ఏం 2

## హమాస్‌కు ట్రంప్ సీరియస్ వార్నింగ్



2

### రోజుకు 2.5 లక్షల టన్నుల


## బొగ్గు ఉత్పత్తి చేయాలి



తొలిఅడుగు, హైదరాబాద్ : పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తిపై అన్ని ఏరియాల జీఎంలతో సీఎండీ మంగళవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో 2

### ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ

## పోలీసులు ఎందుకు పాల్గొన్నారు



తొలిఅడుగు, హైదరాబాద్ : ములుగు జిల్లా చల్పాక సమీపంలో మావోయిస్టులపై జరిగింది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటరేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఆ ఎన్‌కౌం టర్‌పై ప్రభుత్వం వెంటనే జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ 2

### హరీష్‌రావు మెడకు

## ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు



తొలిఅడుగు, (హైదరాబాద్) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది ఈ కేసులో విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటికే పలువురిని దర్యాప్తు అధికారులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగానే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఫోన్‌ను 3

## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం



తొలిఅడుగు, అమరావతి ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించారు. దాదాపు 2

## పవర్ బ్యాంక్ కంపెనీలపై నిషేధం..!

చేసుకుంటున్న రెండు ప్రధాన కంపెనీలపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టగా.. మూడో కంపెనీపై విచారణ జరుపుతున్నది. చైనా నుంచి దిగుమతి అవుతున్న నాసిరకం పవర్ బ్యాంక్‌ల అమ్మకాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలక చర్యలు చేపట్టింది. చైనా నుంచి దిగుమతి చేసుకున్న అనేక పవర్ బ్యాంకులు.. కంపెనీ క్లెయిమ్ చేసిన సామర్థ్యంలో కేవలం 50-60శాతంతో మాత్రమే పని చేస్తున్నాయి. భారతీయ కంపెనీలు ఈ తక్కువ నాణ్యత బ్యాటరీలను చౌక ధరలకు కొనుగోలు చేసి.. మార్కెట్లు ఉత్పత్తులను చౌకగా విక్రయిస్తున్నాయి. ఈ చర్య మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని ప్రభావితం చేయడంతో పాటు భద్రత, పనితీరు విషయంలో కస్టమర్స్‌ని తప్పుదారి పట్టిస్తున్నది.

ఈ నెల ప్రారంభంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ భారతదేశంలో ఉపయోగించే 50శాతం కంటే ఎక్కువ లిథియం బ్యాటరీలను సరఫరా చేసిన రెండు చైనీస్ బ్యాటరీ సరఫరాదారుల రిజిస్ట్రేషన్‌లను చేసింది. గ్వాంగ్‌డాంగ్ క్వాసన్ న్యూ ఎనర్జీ టెక్నాలజీ, గన్‌జౌ నావెల్ బ్యాటరీ టెక్నాలజీ లైసెన్స్‌లను రద్దు చేయగా.. గన్‌జౌ టావోయువాన్ న్యూ ఎనర్జీ విచారణ జరుపుతున్నది. అధికార వర్గాలు నిర్వహించిన టెస్టుల్లో చాలా పవర్ బ్యాంక్‌లు కంపెనీలు ప్రకటించిన సామర్థ్యానికి అనుగుణంగా లేవని గుర్తించారు. ఉదాహరణకు 10వేల ఎంఏహెచ్ బ్యాటరీ అని విక్రయిస్తే.. దాని సామర్థ్యం 4-5వేల ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆయా కంపెనీలు బీఐఎస్ ఆమోదం కోసం పరిమిత సంఖ్యలో నిబంధనల మేరకు పవర్ బ్యాంకులను తయారు చేసి పంపాయి. ఆ తర్వాత కంపెనీలు తక్కువ సామర్థ్యం ఉన్న బ్యాటరీలను భారతీయ బ్రాండ్‌లకు విక్రయిస్తున్నాయి. ఈ నాసిరకం బ్యాటరీలు ధరలో 25శాతం వరకు తగ్గగా.. వినియోగదారులు నాసిరకం ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సి వచ్చింది.

# తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి

మెయిల్ వచ్చిందని ఆగ్రా డీసీపీ సూరజ్ రాయ్ తెలిపారు. ప్రస్తుతం పర్యాటకులను బయటకు పంపి.. పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అయితే, ఇ-మెయిల్ ఎవరు పంపారు? ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకు తాజ్ మహల్ వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులను గుర్తించలేదని పోలీసులు అధికారులు పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో ఉన్న తాజ్ మహల్ పర్యాటక విభాగానికి మంగళవారం ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మేరకు అధికారులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. తాజ్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. బాంబు బెదిరింపు వట్టిదేనన్నారు. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, పోలీసుల బృందాలను రంగంలోకి దింపి తనిఖీలు నిర్వహించామని.. అనుమానాస్పద వస్తువులు దొరకలేదని అరీబ్ అహ్మద్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో బెదిరింపులు పెరిగిన విషయం తెలిసిందే. విమానాలు, విమానాశ్రయాలు, పాఠశాలలకు ఇటీవల వరుసగా బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ 13 వరకు దేశీయ విమానాయాన సంస్థలకు దాదాపు 1,143 బాంబు బెదిరింపులు వచ్చాయని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ రాజ్యసభకు తెలిపారు. బెదిరింపులను కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# హమాస్‌కు ట్రంప్ సీరియస్ వార్నింగ్

తొలిఅడుగు డెస్క్ : ఇజ్రాయెల్ - హమాస్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హమాస్‌కు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టకముందే హమాస్ ఉగ్రవాద సంస్థ చెరలో ఉన్న బందీలను విడిచిపెట్టాలని అల్టిమేటం జారీ చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను అమెరికా అధ్యక్షుడిగా 2025 జనవరి 20న బాధ్యతలు స్వీకరిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. ఈలోపు బందీలను విడుదల చేయాలని తేల్చి చెప్పారు. లేదంటూ నరకం చూస్తారని, గతంలో ఎన్నడూ చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు. కాగా, గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో వెయ్యిమందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. దాడి అనంతరం దాదాపు 200 మందికిపైగా ప్రజలను హమాస్ బంధించి గాజాలోకి తీసుకెళ్లింది. ఆ తర్వాత తాత్కాలికంగా రిగిన కాల్పుల విరమణ ఒప్పందం సందర్భంగా కొందరిని విడుదల చేసింది. బంధీల్లో కొందరు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 51 మంది సజీవంగా ఉన్నారు. బందీలకు సంబంధించిన వీడియో హమాస్ మిలిటరీ విభాగం ఇటీవలే విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో అమెరికా - ఇజ్రాయెల్ జాతీయుడైన 20 ఏళ్ల ఎడాన్ అలెగ్జాండర్ మాట్లాడుతూ.. మమ్మల్ని హమాస్ చెర నుంచి త్వరగా విడిపించండి అంటూ వేడుకుంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ వీడియోపై ట్రంప్ పై విధంగా స్పందించారు.

## బెయిలు వచ్చిన మరునాడే మంత్రి పదవా

మొదటిపేజీ తరువాయి

జరుగుతోందని అత్యున్నత న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. సెంథిల్ బాలాజీకి బెయిలు మంజూరు మంజూరు చేస్తూ ఇచ్చిన తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా సోమవారం న్యాయస్థానం ఈ విధంగా వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వ రవాణా సంస్థలో ఉద్యోగాలిప్పిస్తామంటూ పలువురి వద్ద నగదు వసూలుచేసి మోసానికి పాల్పడ్డారని అప్పటి రవాణా శాఖ మంత్రి సెంథిల్ బాలాజీపై అవినీతి కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసుల ఆధారంగా చట్టవిరుద్ధంగా నగదు బదిలీకి పాల్పడ్డారని సెంథిల్ బాలాజీని ఈడీ అధికారులు గత ఏడాది జూన్ 14న అరెస్టచేశారు. ఈ కేసులో 471 రోజులు జైలుశిక్ష అనుభవించిన సెంథిల్ బాలాజీకి సుప్రీంకోర్టు బెయిలు మంజూరు చేసింది. దీంతో ఆయన బెయిలుపై విడుదలైన మరుసటిరోజు క్యాబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ నిర్ణయం వల్ల సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశముందంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆయనకు బెయిలు మంజూరు చేస్తూ ఇచ్చిన తీర్పు రీకాల్ చేయాలంటూ ఆ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అభయ్ ఎస్.ఓగా, అగస్టిన్ జార్జి మాసిలతో కూడిన ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. బెయిలు మంజూరైన కొన్ని గంటల్లోనే మంత్రిగా ప్రమాణం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. అంతేకాకుండా ఆయన మంత్రి హోదాలో సాక్షులను ప్రభావితం చేయరా అని నిగ్గదీసింది. ఈ మొత్తం వ్యవహారంపై వివరణ ఇవ్వాలని సెంథిల్ బాలాజీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈ నెల 13వ తేదీకి వాయిదావేసింది.

# ఆకాశమే హద్దుగా ఎదగాలి



ఆత్మవిశ్వాసంతో అడుగులేయండి ఆకాశమే హద్దుగా ఎదిగే శక్తి మీ సొంతం అని సీతక్క అన్నారు. కొందరు దివ్యాంగులుగా పుడతారు, మధ్యలో ప్రమాదాల్లో దివ్యాంగులుగా మారుతారని అవయవ లోపాలను మన తప్పులుగా భావించి ఆత్మ నూన్యత భావానికి గురికావద్దని సీతక్క అన్నారు. ఎంతోమంది ఐఏఎస్ లయ్యారు .తమ మేధస్సుతో ప్రపంచాన్ని మార్చారు. హెలెన్ కెల్లర్ మనకు ఆదర్శవంతంగా ఉన్నారని సీతక్క అన్నారు. దివ్యాంగుల సంక్షేమ హాస్టల్లో చదువుకొని 87 మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో సెలెక్ట్ అవ్వడం గొప్ప విషయమని వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని సీతక్క అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం 50 కోట్ల రూపాయలను కేటాయించిందని గతంలో కేవలం కోటి రూపాయలు కేటాయించేవారని



దివ్యాంగుల సంక్షేమము, ఉపాధి కోసము నిధులు వెచ్చిస్తున్నామని సీతక్క అన్నారు. దివ్యంగుల కోసం ప్రత్యేకంగా జాబ్ పోర్టను అందుబాటులోకి తెచ్చామని, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు ఇస్తున్నామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని సీతక్క అన్నారు. రైతు రుణమాఫీ వంటి వాటికోసం 21 వేల కోట్లు కేటాయించామని రైతు పంట పండియకపోతే అందరూ ఉపాసం ఉండాల్సి వస్తుందని అందుకే రైతును ప్రోత్సహించేందుకు 21వేల కోట్ల నిధులు వెచ్చించామని

అందుకే పెన్షన్ పెంపులో కాస్త ఆలస్యం అవుతుందని త్వరలో దివ్యాంగుల పెన్షన్లు పెంచుతామని సీతక్క అన్నారు. మోడీకి దగ్గరగా ఉన్న వాళ్ళు కూడా పింఛన్ల పెంపు కోసం ధర్నాలు చేస్తున్నారని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వము గత పది సంవత్సరాలుగా వికలాంగుల పింఛన్ పెంచట్లేదని దివ్యాంగులకు నెలకి 300/- పించనే మాత్రమే కేంద్రం ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వము పెన్షన్ల వాటాను పెంచాలని యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లనే మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని ప్రధాని మోడీకి దగ్గరగా ఉన్న ఎంపీలు, మద్దతుగా ఉండే నాయకులు కేంద్ర ప్రభుత్వం పింఛన్లు పెంచేలాగా చొరవ తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు పింఛన్లు పెంచినా కేంద్ర ప్రభుత్వం పెంచట్లేదని మీ హక్కుల కోసం ప్రశ్నించండి.. కానీ ముత్తినేని వీరయ్యకు గాజుల చీరలు పంపడమేంటని సీతక్క ప్రశ్నించారు. చీరలు గాజులు వేసుకున్న మహిళలంటే అంత చులకన భావమా? మహిళల వేషధారణ తో కించపరచడం తగదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వము దివ్యాంగుల కష్టాలు తెలిసిన ప్రభుత్వమని మీ స్వయం ఉపాధి కోసం స్కూటర్లు ఇస్తామని మీరు ఈర్ష ద్వేషాలు పెంచుకోవద్దని మనమంతా ఒకే కుటుంబ సభ్యులమని మనల్ని మనం గౌరవించుకోవాలని.. ఒకరికొకరు తోడుగా ఉండి సహకరించుకోవాలని ఒకరికొకరు చేయుతగా ఉండాలని.. ఐక్యతతో అంతా సంతోషం ఉండాలని అన్నారు. పుట్టుక, చావు మన చేతుల్లో లేవని పుట్టక గిట్టుకకు మధ్య ఉన్న ఈ కాలాన్ని అద్భుతంగా మలుచుకోవడమే మన బాధ్యతని ఈ సందర్భంగా సీతక్క అన్నారు. వైకల్యాన్ని చూసి బాధపడకుండా.. మన శక్తిని బయటకి తీయాలని .. ప్రభుత్వం ఎప్పుడు మీకు అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో 10 లక్షల మంది దివ్యంగులు ఉన్నారని వారి సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీతక్క అన్నారు. తమకున్న శక్తి సామర్థ్యాలను ఉపయోగించి సమాజాభివృద్ధి కోసం మీరు పాటుపడుతున్నారని

ఆత్మస్థైర్యం అనేది అతి ముఖ్యమని, ఏదో ఒక రంగంలో పట్టుదలగా రాణించాలని సమాజాభివృద్ధిలో మీ వంతు పాత్ర పోషించాలని మంత్రి సీతక్క అన్నారు. ట్రాన్స్ జెండర్ ల కోసం ప్రత్యేక క్లినిక్లను ఏర్పాటు చేస్తున్నామని పోలీస్ శాఖలో వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ట్రాఫిక్ విభాగంలో వారి సేవలను వినియోగించు కుంటామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అన్నారు. ఈనెల 7న ముఖ్యమంత్రి ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్ జెండర్లకు నియామక పత్రాలను అందజేస్తారని ఆత్మ స్థైర్యంతో అందరూ ముందు అడుగు వేయాలని సూటి పోటు మాటలు అన్న అధైర్య పడొద్దని కష్టపడి అంగవైకల్యాన్ని జయించాలని మంత్రి సీతక్క అన్నారు.

## బొగ్గు ఉత్పత్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతి నిమిషం విలువైనదని.. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలని సీఎండీ సూచించారు. గనులలో ప్రతి నిమిషం బొగ్గు ఉత్పత్తికి కీలకమైనదని సీఎండీ బలరామ్ అన్నారు. ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతి గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## తెలంగాణ పోలీసులు ఎందుకు పాల్గొన్నారు

మొదటిపేజీ తరువాయి

మంగళవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ప్రశ్నించే వాళ్లకు బతికే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. 2026 నాటికి మావోయిస్టులను తుడిచిపెడతామని కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించడంలోని అర్థం ఏమిటని? కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రశ్నించే వారికి స్వేచ్ఛ లేదా? వారిని బతకనివ్వరా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టులు పరిమిత సంఖ్యలోనే ఉండవచ్చని, కానీ వారితో పాటు కమ్యూనిస్టులందరి భావజాలం ప్రశ్నించడమేనని, ప్రశ్నించే వారందరినీ చంపేస్తారా? అని ఆయన ప్రశ్నించారు.

## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం

మొదటిపేజీ తరువాయి

మూడు గంటలపాటు జరిగిన సమావేశంలో మంత్రివర్గం కీలక నిర్ణయాలకు ఆమోదం పలికింది. ముఖ్యంగా సమీకృత పర్యాటక 2024-29 కి ఆమోదం తెలిపింది. స్పోర్ట్స్ పాలసీలో మార్పులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ ఆమోదించిన 23 అంశాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు, ఏపీ టెక్స్టైల్,ఏపీ మారిటం, డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు ఆత్మారణ దినోత్సవాన్ని జరుపడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# హరీష్‌రావు మెడకు ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

మొదటిపేజీ తరువాయి

ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని పంజాగుట్ట పోలీసులకు చక్రధర్ ఫిర్యాదు చేశారు. దీంతో హరీష్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కేసు నమోదు చేశారు. సెక్షన్ 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదైంది. గతంలో హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసులో డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసీపీకి చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అలర్ట్ మెసేజ్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో రెండుసార్లు పోలీసులు విచారణ చేశారు. హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోసారి విచారణకు రావాలని పోలీసులు ఆదేశించడంతో జూబ్లీహిల్స్ ఏసీపీ ముందు చక్రధర్ గౌడ్ విచారణకు హాజరయ్యారు. ఆయన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులు పరిశీలించి విచారణ చేశారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని, తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు ఆపిల్ కంపెనీ ద్వారా తనకు అలర్ట్ మెసేజ్ వచ్చిందని, దీనిపై గతంలో డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు.

గంటన్నర పాటు పోలీసులు విచారణ జరిపి.. స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారని తెలిపారు. అప్పటి టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి హరీష్ రావుకు సరెండర్ అవ్వాలని... లేకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారని చెప్పారు. తన వ్యక్తిగత ఫోన్‌తో పాటు తన భార్య, డ్రైవర్, తమ కుటుంబ సభ్యుల ఫోన్లు అన్ని ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, తాము చెప్పినట్లు వినకపోతే తన కుటుంబాన్ని అంతం చేస్తామంటూ అప్పటి ట్రాన్స్‌పోర్టు డీసీపీ రాధా కిషన్ రావు బెదిరింపులకు దిగారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసి పోరాటం చేస్తున్నానని, న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ వేసి పోరాటం చేస్తానని చక్రధర్ గౌడ్ స్పష్టం చేశారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధా కిషన్ రావు, భుజంగరావు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేసింది. ఇప్పటికే రెండు సార్లు బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు కొట్టివేసింది. భుజంగరావు, రాధా కిషన్ రావులు ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి



మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కూడా గతంలో పోలీసుల విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ నేతృత్వంలోని బృందం ఆయనను విచారించింది. విచారణలో మాజీ అదనపు ఎస్పీ తిరుపతన్న కాల్ లిస్ట్ చుట్టూ తిరిగింది. "మీరు తిరుపతన్న మొబైల్ ఫోన్‌కు రెండు ఫోన్ నంబర్లు పంపించారు. వాటిని ఎందుకు పంపారు" అని పోలీసులు ప్రశ్నించారు. రెండు గంటల పాటు విచారణ కొనసాగింది. కాగా.. ఈ కేసులో ఇటీవలే మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించిన విషయం తెలిసిందే.. లింగయ్య ఇచ్చిన రెండు నంబర్లను తిరుపతన్న ట్యాప్ చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులు మదన్‌రెడ్డి, రాజ్‌కుమార్ ఫోన్లను తిరుపతన్న ట్యాప్ చేసినట్లు నిర్ధారణ కావడంతో.. పోలీసులు లింగయ్యను మరోమారు విచారించారు. ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు, ఓ పారిశ్రామికవేత్తను పోలీసులు విచారించారు. ఈ కేసు నమోదైన తర్వాత.. ఎఫ్ఎస్ఎల్ నివేదిక రావడంతో.. అధికారులు తిరుపతన్న కాల్‌డేటా ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసి.. ఆ తర్వాతే భారత్‌కు వచ్చే యోచనలో ఉన్నట్లు పోలీసువర్గాలు చెబుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌కు ఇజ్రాయెల్ నుంచి ప్రత్యేక పరికరం(షార్ట్ రేంజ్ బగ్) తెప్పించిన రవిపాల్‌ను మరోసారి విచారించేందుకు దర్యాప్తు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# క్కుతుబుల్లాపూర్ ప్రతిభా వంతుల దినోత్యవం





తొలి అడుగు, డిసెంబర్ 03,కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ మరియు గాజులరామారం సర్కిల్ పరిధిలో ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్యవం సందర్భంగా క్కుతుబుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ కే పి వివేకానంద ముఖ్య అతిధులుగా పాల్గున్నారు ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతుల సంఘాలను శాసన సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతుల పొదుపు సంఘాల వారికీ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది మరియు విభిన్న ప్రతిభా వంతులకు ట్రై సైకిల్స్ పంపణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ మంత్రి సత్యనారాయణ, కార్పొరేటర్, శ్రీ. వి. నర్సింహా కుతుబుల్లాపూర్ డిప్యూటీ కమీషనర్ గారు, శ్రీ. మల్ల రెడ్డి, గాజులరామారం డిప్యూటీ కమీషనర్, శ్రీమతి. హిమబిందు,డి.పి.ఓ. కుతుబుల్లాపూర్ సర్కిల్-25 , శ్రీమతి. హరిప్రియ,డి.పి.ఓ. గాజులరామారం సర్కిల్-26 మరియు రెండు సర్కిల్స్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు విభిన్న ప్రతిభా వంతుల సంఘాల అధక్షులు పాల్గున్నారు.

# వికలాంగుల మనోధైర్యం గొప్పది ప్రపంచాన్ని జయించే సత్తా ఉంది

- వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేసింది కేసీఆరే
- వికలాంగులకే కాంగ్రెస్ చేసిందేమీ లేదు
- ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వారితో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ కవిత
- శేరిలింగంపల్లి వికలాంగులకు నూతన వస్త్రాలు అందజేత
- రవీందర్ యాదవ్ పేదల కోసం అహర్నిషలు శ్రమిస్తున్నారు -ఎమ్మెల్సీ కవిత
- కేసీఆర్ ఉంటేనే వికలాంగులకు భరోసా -రవీందర్ యాదవ్

తొలిఅడుగు, శేరిలింగంపల్లి: వికలాంగులకు అండగా నిలిచి ఆదుకుంది భారాస అధినేత కేసీఆర్ మాత్రమేనని ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. అధికారంలోకి రాగానే రూ. 3000 పింఛన్ ను ఇవ్వడంతో పాటు దాన్ని పెంచిన ఘనత కూడా కేసీఆర్ దేనని వెల్లడించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి వికలాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. సామాన్యుల కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం రవీందర్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వికలాంగులను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. దివ్యాంగుల సంక్షేమాన్ని చేసి చూపించింది కేవలం కేసీఆర్





మాత్రమేనన్నారు. వికలాంగులు అన్నింట్లోనూ రాణించాలన్నారు. మనోధైర్యంతో ప్రపంచాన్ని జయించే శక్తి వికలాంగులకు ఉందని, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సాధించిన ఘనతలు ఉన్నాయని గుర్తు చేశారు. భారాస పేదల పక్షాన నిలవడమే కాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి నుంచి తరలి వచ్చిన నేతలు, పలువురు వికలాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వికలాంగులు అన్నింట్లో రాణించాలని, మనోధైర్యంతో ప్రపంచాన్ని జయించే సత్తా ఉందని చెప్పారు. భారాస అధికారంలోకి రాగానే వికలాంగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలతో కేసీఆర్ అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దివ్యాంగులకు పరికరాల పంపిణీ

తొలిఅడుగు పటాన్ చెరు: దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు సర్కిల్ పరిధిలోని 3 డివిజన్లకు సంబంధించిన 225 మంది దివ్యాంగులకు 17 లక్షల 97 వేల రూపాయలతో కొనుగోలు చేసిన వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, ట్రై సైకిళ్లను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళు _న్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గతంలో 400 మంది దివ్యాంగులకు నాలుగు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలను అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సిఐ వినాయక్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.



## ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవము:

**- నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె. పాండురంగయ్య**



తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 3: ఈనెల 4న బుధవారం రోజున ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆమనగల్లు మార్కెట్ కమిటీ యార్డులో ఉదయం 9.30 నిమిషాలకు కార్యక్రమం ప్రారంభం జరుగుతుందని నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండే పాండురంగయ్య పత్రికా విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుణ ఇన్చార్జి మినిస్టర్ దామోదర రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు మల్లురవి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీ చంద్ రెడ్డి పాల్గొంటున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తాలూకా పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు యూత్ పార్టీ అధ్యక్షులు నాయకులు ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల శ్రేణులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నారు.

## బాలికల పాఠశాలకు వాటర్ పైప్ లైన్ ఏర్పాటు: కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్



తొలి అడుగు, ఆమనగల్ డిసెంబర్ 3: ఆమనగల్ పట్టణ 15 వార్డ్ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా మంచినీటి సౌకర్యం లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న 15 వార్డ్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ వాటర్ పైప్ లైన్ పనులను మరమ్మత్తు మున్సిపల్ కమిషనర్ వసంత సహకారంతో. చేయించారు. దీంతో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అమంగల్ మున్సిపల్ కమిషనర్ వసంతకు కౌన్సిలర్ లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి సహా ఉద్యోగులు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్లకు వెంటనే నిధులు విడుదల చేయాలి: బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పత్యనాయక్



తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 3: అమనగల్ మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ దళిత సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా పత్యనాయక్ మాట్లాడుతూ... దళితుల జీవితాలను గొప్పగా మార్చాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ గారు దళిత బంధు అనే పథకాన్ని రూపొందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం ఎన్నికల కోడ్ సందర్భంగా విడుదలైన దళిత బంధు యూనిట్లకు నిధులు వెంటనే విడుదల చేయాలని మరియు దళిత బంధు పథకాన్ని కొనసాగించాలని ఆమనగల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా" పత్యనాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వస్పుల సాయులు, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరమళ్ళ సుభాష్, మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, వస్పుల రంజిత్, కాలే విక్రమ్,దేవేందర్,మహేష్, గణేష్ నాయక్,ధార యాదయ్య, భీంజి నాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు బానోతు రోహిత్ ఎంపికలి




తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 3 : నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి బానోతు రోహిత్ నాయక్ బేస్ బాల్ క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గట్ల మల్యాల ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డి.రాజ్ కుమార్ వద్ద బానోతు రోహిత్ నాయక్ బేస్ బాల్ క్రీడలో శిక్షణ పొందాడు. ఈ క్రీడలో దర్శనాల రాజ్ కుమార్ శిక్షణలో మెళకువలు నేర్చుకున్నాడు. క్రీడలో లోపాలను ఎప్పటికప్పుడు సరి దిద్దుకుని ఉత్తమ క్రీడాకారునిగా ఎదిగాడు. పాఠశాల క్రీడా సమాఖ్య(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో మండల, జిల్లా స్థాయిల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచాడు. దీంతో జిల్లా స్థాయి ఎంపిక కమిటీ బి.రోహిత్ నాయక్ ను రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక చేసింది. గత నెల(నవంబర్) 16 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు నిర్మల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో సిద్దిపేట జిల్లా తరపున ఆడాడు. ఈ పోటీల్లో ఆత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బి.రోహిత్ నాయక్ ను జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల (డిసెంబర్) 17 వ తేదీ నుండి నుండి 20 వ తేదీ వరకు 68వ జాతీయస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీల్లో ఆడనున్నాడు. తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొంటారని గట్లమల్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసు రమేష్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బానోతు సరోజన, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు డి.రాజ్ కుమార్ ను, జాతీయ స్థాయి బేస్ బాల్ ఎస్.జి.ఎఫ్. పోటీలకు ఎంపికైన విద్యార్థి బానోతు రోహిత్ కుమార్ ను అభినందించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం: ముఖ్యఅతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషనర్ సభ్యులు అల్లోజీ ఆచారి గురుస్వామి





తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 3 : అమనగల్ పట్టణంలోని అయ్యప్పకొండ పై అయ్యప్పస్వామి మహపడిపూజ కార్యక్రమం ఏలే శివ నరేష్ స్వామి ఘనంగా నిర్వహించారు ఎంతో భక్తి శ్రద్ధలతో, భజన కార్యక్రమలతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు, గురుస్వామి తల్లోజు ఆచారి గారు మరియు ఆధ్యాత్మిక గురువులు శివనంద స్వామి గురువు గార్లు విచ్చేసి స్వాములకు ,భక్తులకు ఆధ్యాత్మిక సందేశము చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు హనుమాన్ స్వాములు, శివ స్వాములు మరియు సన్నిదానం స్వాములు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురైన రైతు




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 03 : వ్యవసాయ బోరుబావి వద్ద విద్యుత్ షాక్ గురైన ఘటనలో ఒకరు గాయాలపాలైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దూంపూర్ గ్రామానికి చెందిన జాప కుమారస్వామి అనే యువరైతు తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి బోరుమోటరు ప్రారంభించే సమయంలో విద్యుత్ షాక్ కు గురైనట్లు తెలిపారు. వెంటనే బాధితున్ని 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గోపు రాజ్ కుమార్ , పైలెట్ జున్న బాలరాజు లు సంఘటన స్థలాన్ని చేరుకొని చేతులు కాలి పడి ఉన్న జాప కుమారస్వామిని.. ప్రధమ చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి ఆస్పత్రికి తరలించారు. కాగా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సకాలంలో ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 03 : తెలంగాణ రాష్ట్రములో అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పాలనను విస్మరిస్తూ వదిలేసిందని, దీంతో ప్రజలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని నంగునూరు మండల మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్యలు అన్నారు. నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నవి వైద్య ఆరోగ్య ఉత్సవాలు కాదు అని అనారోగ్య ఉత్సవాలని ఎద్దేవా చేశారు. పల్లెల్లో, పట్టణాల్లో నిధులు లేక పారిశుధ్యం పడకేసిందని, గ్రామాల్లో పారిశుద్ధ్యం, బ్లీచింగ్ లేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మందులు లేక కొరత ఏర్పడి ప్రజలకు వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు. గతంలో కేసీఆర్ పాలనలో వైద్య రంగానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు అందించి మగ పిల్లవాడు పుడితే 12 వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే 13 వేల రూపాయలు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ కేసిఆర్ పాలనలో ప్రతీ గ్రామానికి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయడం జరిగిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేడు వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలమైందని, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల భీమా ఎక్కడ ఏ ఆసుపత్రుల్లో కూడా అమలు చేయలేకపోయారని ఈ వైద్య ఆరోగ్య ఉత్సవాలు జరుపుకుంటున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 ప్రకటనలు చేసుకోవడం సిగ్గు చేటని, మహిళలకు 2500 భృతి ఇవ్వనందుకా, సంపూర్ణ రుణమాఫీ చేయనందుకా, ఆటో కార్మికులకు 12000 జీవనభృతి ఇవ్వకుండా మొండి చేయి చూపినందుకా ఎందులో రాష్ట్రం రైసింగ్ నెంబర్ వన్ అయిందని అని ప్రశ్నించారు. సజావుగా సాగుతున్న రైతాంగాన్ని కుదేలు చేసినందుకా బోనస్ కాస్తా బోగస్ చేసినందుకా, ఈ వారోత్సవాలు ఎందుకోసమని ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అనే నానుడి నుండి నేను పోతా బిడ్డో సర్కారు దవాఖానాకే అనే విధంగా సర్కారు దవాఖానాలకు పునర్జీవం పోసిన మహోన్నత వ్యక్తి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని తెలిపారు. కానీ మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వైద్య సేవలు అందించకా మళ్ళీ పాత నానుడే ముందుకు వచ్చిందని వైద్య రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, సిఎం రేవంత్ రెడ్డికి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.తప్పా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజల పై అనేక రకాలుగా భారం మోపుతే మాత్రం రాబోయే రోజుల్లో ప్రజలు ఆగ్రహానికి గురికాక తప్పదని, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంగ కుమార్ పాల్గొన్నారు.



# బాధితునికి ఫోన్ అందజేత

**– సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు**



తొలి అడుగు, సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 03 గత నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు టెక్నాలజీ సాయంతో గుర్తించి తిరిగి అందజేసినట్లు సిద్దిపేట్ ఎస్సై వాసుదేవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిగిరి కృష్ణ, మహమ్మద్ సాజిద్ అనే వ్యక్తులు సిద్దిపేట పట్టణంలో నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి ఫిర్యాదు చేశారన్నారు. కాగా ఫోన్ నెంబర్ ను, ఐ ఎం ఈ ఐ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయగా లభించినట్లు తెలిపారు. ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్లు అమ్మితే కొనుగోలు చేయవద్దని సూచించారు.

# కడ్తాల్ లో ఘనంగా శ్రీకాంతచారి 15వ వర్ధంతి వేడుకలు

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 3 : తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీకాంత్ చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని తెలిపారు. రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ చారి అని తెలిపారు. అలాంటి త్యాగమూర్తి కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు నరసింహ, లక్ష్మణాచారి, శ్రీను నాయక్, పాండు నాయక్, రామచంద్రయ్య, మహేష్, వెంకటేష్, అంజి, శ్రీను, కృష్ణ, కుమార్ పాండు దేవా మల్లేష్ వెంకటేష్, సూర్య, బన్నీ, యాదయ్య, కిషన్, నగేష్, రాజేష్, సక్రు, జగన్, వినోద్, శ్రీకాంత్, టిల్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# వెంకటయ్య గౌడ్ హఠాన్మరణం తీరని లోటు

**– మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

తొలిఅడుగు, కల్వకుర్తి డిసెంబర్ 3 : తలకొండపల్లి మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ తండ్రి తిరుమణి వెంకటయ్య గౌడ్ హఠాన్మరణం తీరని లోటని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. వెంకటయ్య గౌడ్ హఠాన్మరణ వార్త విన్న నాయకులు హుటాహుటిన ఆయన ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వెంకటయ్య గౌడ్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ కు మనోధర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతి శంకర్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్, పోలీసుల మెరుపు దాడి నగదు స్వాధీనం

తొలి అడుగు, సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 03 : జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, జగదేవపూర్ పోలీసులు వెళ్లి దాడి చేశారు. 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1,04,833/- వేల రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు, 1 మోటార్ సైకిల్, 2 కార్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జగదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు. కాగా పేకాటిడిన వారిలో భీమ్ యెల్లం, సామల కుమార్, కర్రే రాము, వట్టిపల్లి శ్రీనివాస్, చిత్తరాల యాదగిరి, కొంపల్లి నర్సింలు, విరపట్నం స్వామి, జెపల్ల రాములును అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కాగా మదు, ప్రవీణ్, పోచయ్యలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.



# 66 మోసాలు పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆరు అబద్దాలు

తొలిఅడుగు, మెదక్ జిల్లా నర్సాపూర్, డిసెంబర్ 3 : నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ గ్యారంటీల గారడి, ఆరు అబద్ధాలు, 66 మోసాల పేరుతో కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై సమావేశం నిర్వహించారు. ఉదయం బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను బయటపెడతామని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసాలను వివరిస్తామని వారు తెలిపారు.



## ఘనంగా తెలంగాణ ఉద్యమ మలిదశ అమరుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి

– ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు : జోగు అంజన్న



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, జిల్లా వలిగొండ, డిసెంబరు : 03 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బస్టాండ్ రాజీవ్ గాంధీ విగ్రహం సెంటర్ లో మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రత్యేక రాష్ట్ర సాధన తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15 వ వర్ధంతి మంగళవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వర్ధంతి సమావేశానికి మారగోని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి జోగు అంజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రత్యేక అతిథి కల్లెం లక్ష్మారెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జోగు అంజన్న మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి, బత్తిని రవీందర్, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రమేష్, పాతకోట నరేష్, పబ్బు స్వామి, మల్లం వెంకటేశం, దండ మల్లికార్జున్, పుసుకూరి లింగస్వామి, ఐటిపాముల పుష్పమ్మ, రాము సింగ్, మారగోని నరసింహ గౌడ్, కన్నెకంటి శ్రీనివాసచారి, మునుకుంట్ల అశోక్, శీలం ఇందిర, ఎల్లంకి పాండు, రామ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



తొలి అడుగు, సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 03 : దివ్యాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ వికలాంగులు మరియు వయోవృద్ధుల ప్రత్యేక అవసరాలు తీర్చడానికి ఏర్పడిందిది వికలాంగులు హక్కుల చట్టం 2016 మరి ఇతర చట్టాలలోని వికలాంగులకు నిబంధించిన ఈ అమలు చేస్తుంది.

అందరితోను అందర్నీ కలుపుకుపోయే సహజ నిర్మాణం గురించి ప్రత్యేక సామర్థ్యాలు అదనపు వైకల్యాల గుర్తింపులో నిర్దిష్ట ఆవశ్యకతల గురించి పెద్ద ఎత్తున అందరికీ అవగాహన కల్పించడం ముందున్న ముఖ్యమైన సరైన అవగాహన ఏర్పడినప్పుడు వివిధ రంగాలలో వికలాంగులకు అవకాశాలు కల్పించడం వీలవుతుంది ద్వారా వారి అభివృద్ధిని ప్రోత్సహిస్తూ స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ గౌరవనీయమైన జీవనం వారికి అందించగలుగుతాము. సహజమైన మరియు సుస్థిరమైన భవిష్యత్తు కోసం వైకల్యాలు ఉన్న వ్యక్తుల నాయకత్వాన్ని పెంపొందించడం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2024 జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో 480 మంది దివ్యాంగులు పాల్గొనడం జరిగింది పథకాల గురించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవహరించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ వికలాంగుల శాఖ ద్వారా నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది గత సంవత్సరంలో శాఖ ద్వారా వివిధ రకాల పథకాల గురించి లబ్ధి పొందిన వివరాలు తెలియజేశారు. రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగత్వం శరీరానికి కానీ మనసుకు కాదని తెలిపారు. దృఢమైన మనసు విద్య ఏదైనా పొందవచ్చు అని తెలిపారు. మరియు దివ్యాంగులు కోరిన కింది సమస్యలకు సంబంధించిన ఆధార్ కార్డు సదరం సర్టిఫికెట్ ఆర్టిసి బస్సు పాసులు త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. జిల్లాస్థాయిలో నిర్వహించబడిన దివ్యాంగుల క్రీడల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది మరియు జిల్లా అదన కలెక్టర్ దివ్యాంగుల విశిష్ట సేవలు అందించిన అసోసియేషన్ సభ్యులను 30 మందిని సత్కరించడం జరిగింది.

## పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందిస్తాం : ఎమ్మెల్యే కసిరెడ్డి



తొలి అడుగు, అమంగల్ డిసెంబర్ 3: పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం అమనగల్ పట్టణంలో మేడిగడ్డ తండా కు చెందిన అనిత కు మంజూరైన 60 వేల రూ"ల సీఎం సహాయ నిధి చెక్కును బాధితురాలి తరపున గ్రామస్తుడు అయిన విజయ్ రాథోడ్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తు ప్రజా ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ. పార్టీ అధ్యక్షుడు జగన్.బిచ్య నాయక్.మాజీ ఎంపిటీసీ శ్రీనివాస్ రెడ్డి. మెకానిక్ బాబా.కృష్ణ. అలీం.మహేష్.శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు

## కానిస్టేబుళ్లకు వారం పాటు శిక్షణ



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 03 : ప్రొబిషనరీ సివిల్ కానిస్టేబుళ్లకు సీసీటీఎన్ఎస్, టీఎస్ కాప్ నూతన టెక్నాలజీ, వర్టికల్స్, డయల్ 100 కాల్స్, తదితర వాటి గురించి వారం రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఐటీ కోర్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.పి అనురాధ ఆదేశాల మేరకు నూతనంగా వచ్చిన ప్రొబేషనరీ సివిల్ కానిస్టేబుళ్లకు వారం రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సిసిటిఎన్ఎస్, టీఎస్ కాప్, డయల్ 100, 7ఇంటిగ్రేటెడ్ ఫార్మ్స్, నూతన టెక్నాలజీ, రిసెప్షన్ వర్టికల్, ఎంట అఫెండర్స్, పాయింట్ బుక్స్, బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిడిఆర్ ఎనాలసిస్, సీఈఐఆర్, ఫింగర్ప్రింట్, ఎఫ్ఐఆర్, పార్ట్ వన్ స్టేట్మెంట్, పార్ట్ టు స్టేట్మెంట్, రిమాండ్ డైరీ, చార్జ్ షీట్ మరియు శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు నిర్వహించవలసిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క ప్రొబిషనరీ కానిస్టేబుల్ క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఉద్యోగ నిర్వహణలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని తెలిపారు. ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, రాజిరెడ్డి, స్వామి, హరికృష్ణ, రమేష్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## భూమి పోయే వారికి అన్యాయం జరగనివ్వను



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 3 మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో రీజనల్ రింగ్ రోడ్డు వలన భూమి కోల్పోతున్న ఆయా గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమావేశం నిర్వహించారు.

భూమే ఆధారంగా వ్యవసాయమే బతుకుదెరువుగా జీవనం సాగిస్తున్నామని అలాంటి భూమిని రిజనల్ రింగ్ రోడ్డు కు తీసుకోవడం అత్యంత బాధకరమైనను ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఇవ్వడానికి సుముఖంగా నే ఉన్నా నష్ట పరిహారం విషయంలో ప్రత్యేక చొరవ చూపించి బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న ధరను ఆయా గ్రామాల వారిగా తెలుపుతు దానికనుగుణంగా తగినంత మొత్తంలో నష్టపరిహారం లేదా ల్యాండ్ పూలింగ్ లో మాదిరి అక్కడే రోడ్డు వెంబడి కొంత స్థలం అయిన ఇప్పించగలరని ఆయా గ్రామ రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....

జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం గుండా రీజనల్ రింగ్ రోడ్డు వెళ్ళుందున ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి ఒప్పుకోవడం శుభపరిణామం. ఆయా గ్రామాల్లో భూమి వ్యాల్యూ ను మీరు తెలిపిన వాటిని పూర్తిగా నోట్ చేసుకుని దీనిని రాష్ట్ర స్థాయి అధికారులకు పంపించి అందరికీ న్యాయం చేయడానికి నా వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ల్యాండ్ పూలింగ్ గుర్చి కూడా అధికారులతో చర్చిస్తానని తెలిపారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సిపిఎం జిల్లా మూడవ మహాసభలు విజయవంతం

**– సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఆముదాల మల్లారెడ్డి ఎన్నిక**

**– ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మానాలు ఆమోదించిన జిల్లా మహాసభ**




తొలి అడుగు, సిద్దిపేటజిల్లా, డిసెంబర్ 03 : గజ్వేల్ పట్టణంలో డిసెంబర్ ఒకటి, రెండు తేదీల్లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా మూడవ మహాసభలు అత్యంత జయప్రదంగా జరిగాయని, ఈ మహాసభల్లో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా:– కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, సంద బోయ ఎల్లయ్య, శెట్టి పెల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులుగా:– కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, అమ్ముల బాల నరసయ్య, తాడూరి రవీందర్, బద్దిపడిగ కృష్ణారెడ్డి, సింగిరెడ్డి నవీన, అత్తిని శారద, తిప్పారపు శ్రీనివాస్, రాములు, దాసరి ప్రశాంత్, జాలిగపు శిరీష 21 మందితో జిల్లా కమిటీ ఎన్నికయిందని తెలిపారు. ఈరోజు సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ ఈనెల ఒకటి రెండు తేదీలలో జరిగిన జిల్లా మహాసభల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మానాలను ఆమోదించిందని తెలియజేశారు. సిద్దిపేట జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలని జిల్లాలో ఉన్న వనరులను ఉపయోగించి పారిశ్రామికంగా, వ్యవసాయకంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, చేర్యాల, దుబ్బాకలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని, జిల్లాలో ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాలని వారికి అందాల్సిన పరిహారాలు మొత్తం చెల్లించాలని నివాస ప్రాంతాలలో నిర్వాసితులకు సౌకర్యాలు కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, జిల్లాలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎలాంటి షరతులు లేకుండా రైతాంగానికి పట్టాదార్ పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతాంగానికి రైతు భరోసా పథకం వెంటనే అమల్లోకి తీసుకురావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర రైతు పెట్టుబడి పెట్టిన డబ్బులకి అదనంగా 50 శాతం కలిపి కనీస మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, గ్రామీణ ఉపాధి హామీ చట్టంను పటిష్టంగా అమలు చేసి పట్టణ ప్రాంతాలకు పనిని విస్తరించాలని 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయల కూలి ఇవ్వాలని, వివిధ కారణాలతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని, మహిళలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను హత్యలు అత్యాచారాలను అరికట్టాలని మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మిస్ చార్జీలను వెంటనే విడుదల చేసి విద్యారంగ సమస్యల పరిష్కరించాలని, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి వివక్షతను రూపుమాపాలని, కనీస వేతనం 26,000 రూపాయలు ఇచ్చి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించి పర్మినెంట్ చేయాలని, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లో కనీస వేతనాలు వెంటనే సవరించాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని ప్రమాదాలు జరిగితే యాజమాన్యం ప్రభుత్వం సంస్థలే భరించాలని, కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేసి కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రుణాలు ఇవ్వాలని, పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాదంలో మరణించిన వారికి పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి, ఎం వి యాక్ట్ 2019 ని సవరించాలని, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, స్కీం వర్కర్లను కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఫీల్డ్ అసిస్టెంట్స్ ఐకెపి వివోఏలు సెకండ్ ఇయర్ పట్టణ ఆర్పీలు తదితర రంగాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్ల అందరిని ఉద్యోగులుగా గుర్తించాలి, కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలు ప్రయాణికులకు అదనంగా బస్సులు నడపాలని, రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సహాయం ఎకరాకు 15000 రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయాలని, చేయూత పథకం ద్వారా పెంచి ఇస్తామన్న పెన్షన్లను వెంటనే ఇవ్వాలని, అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, మహిళలకు ఇస్తామన్న ఆర్థిక సహాయం 2500 వెంటనే ఇవ్వాలని రేషన్ కార్డు లేని పేదలను గుర్తించి రేషన్ కార్డులు ఇవ్వాలని, బీడీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని, జిల్లాలో ధరణిలో ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కారం చేయాలని, అసైన్మెంట్ భూములకు పట్టాలు రాని రైతులకు వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని అభివృద్ధి పేరుతో పేదల భూములు గుంజుకోవడం వెంటనేఆపాలని సిపిఎం సిద్దిపేట జిల్లా మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమస్యల పరిష్కారం కోసం నాన్న కాలంలో బలమైన ఉద్యమాలు పోరాటా నిర్మిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య,శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలిగాపు శిరీష పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## – రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**– కొత్వాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీకి పాలాభిషేకం**



తొలిఅడుగు, పాల్వంచ, డిసెంబర్ 03 : రైతుల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ. 500/– బోనస్, ఒకే దఫా 2 లక్షల రూ" లు రుణమాఫీ రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని సంగెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో కలిసి కేక్ కట్ చేసారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభ్యుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. రైతుల సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీ, ధాన్యంపై రూ "500/– బోనస్, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలు చేపట్టి రైతు సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చాటుతుందన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ %గ్రుజ% యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, గంగుల వెంకటేశ్వరరెడ్డి, గంధం నరసింహారావు, పర్వా సురేందర్ రెడ్డి, పాకాలపాటి రోశయ్య చౌదరి, రావులపల్లి కొండయ్య, అప్పోజు సత్యనారాయణ, రాంబాబు, జారె బాబు, వీరయ్య, ఎలీనా తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్లకు బానిసలుగా మరి జీవితాలను నాశనం చేసుకోవద్దు...

**– యువతకు ఎస్ ఐ సుభాష్ సూచన**




తొలిఅడుగు, హత్నూర, డిసెంబర్ 3 : యువత,,విద్యార్థుల జీవితాలను చీకటిలోకి నెట్టే మహమ్మారి సెల్ ఫోన్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని హత్నూర ఎస్ ఐ కె సుభాష్ విద్యార్థులు,,యువతకు పిలుపునిచ్చారు... మండలంలోని గ్రామంలో ఉన్న గ్రామస్తులకు సెల్ ఫోన్,,సైబర్ నేరాలు గురుంచి అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఆన్లైన్ గేమ్స్,,సైబర్ నేరాలకు ఆకర్షితులు కావోద్దని వాటికి దూరంగా ఉండాలని అన్నారు..యువత మహిళల పట్ల గౌరవ ప్రధంగా ఉండాలని సూచిస్తూ.. యువతులను ఇవ్ టీజింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు... విద్యార్థులు యవ్వన దశలోకి వస్తున్న వేళ అమ్మాయిలు,, ఆడంబరాలకు పోకుండా చదువు మీద దృష్టి సారించాలని హితబోధ చేశారు.. సెల్ ఫోన్ లో అమ్మాయిల ఫోటోలు మార్ఫింగ్,,ఆన్లైన్ గేమ్స్,,యాప్ లలో డబ్బులు సంపాదించవచ్చుననే ఆలోచనలో ఉండడం ఎంత పెద్ద నేరానికి దారి తీస్తుందో విద్యార్థులకు గ్రామస్తులకు వివరించారు... జీవిత మొదటి అంకంలో 25 సంవత్సరాలు కష్టపడితే మిగిలిన 75 ఏళ్ళు సమాజంలో గొప్పగా,,గౌరవంగా జీవించవచ్చునని మహాత్ముల జీవితాలను ఉదహరిస్తూ విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు.. అవగహన కార్యక్రమంలో ఎస్సై కే సుభాష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అయ్యప్ప ఇరుముడి మహా పడిపూజ లో పాల్గొన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ .శ్రీనివాస్ యాదవ్



తొలిఅడుగు, కల్వకుర్తి డిసెంబర్ 3 : తలకొండపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ,ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు దైవ చింతనను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శేఖర్ రెడ్డి స్వామి,రవి స్వామి,శేఖర్ స్వామి,సురేష్ రెడ్డి స్వామి,వినయ్ స్వామి,లాల్ కుమార్,వెంకటేష్ స్వామి,మహేష్ స్వామి,కార్తీక స్వామి,అంతారం శ్రీను స్వామి,జంగిలి స్వామి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, డిసెంబర్ : 03 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మచ్చవతారంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి అవతారంలో ఉన్న ఏకైక దేవాలయం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో "ప్రజాపాలన, ప్రజావిజయోత్సవాలు " పురస్కరించుకుని ప్రజా సంరక్షణార్థం మంగళవారము రోజ ఉదయం10:00 గంటల నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు ,నరసింహ హెూమాలు , స్వామివారికి కళ్యాణమహోత్సవము, పల్లకి సేవ, వివిధ పూజా కార్యక్రమాలు అలాగే సాయంత్రం 5.00 గంటల నుండి శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ, లలిత సహస్రనామ పారాయణాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, అర్చకులు సాములు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌దే హవా



న్యూఢిల్లీ, తొలిఅడుగు : దేశంలోని 7 ప్రధాన నగరాల్లో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్)లకు చెందిన ఆఫీస్ స్పేస్ 526 మిలియన్ చదరపు అడుగులుగా ఉన్నదని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ మంగళవారం తెలిపింది. 'రీట్స్: రీషేపింగ్ ఇండియాస్ కమర్షియల్ స్పేస్' పేరిట విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు వెల్లడించింది. ఈ స్టాక్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లుగా ప్రకటించింది. హైదరాబాద్, ఢిల్లీ-ఎన్సీఆర్, ముంబై, బెంగళూరు, చెన్నై, పుణె, కోల్‌కతా నగరాల్లో మొత్తం 884.1 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-ఏ కార్యాలయ స్థలాలున్నాయని వెస్టియన్ డాటా చెప్తున్నది. ఇందులో రీట్స్‌కు చెందినదే 526.3 మిలియన్ చదరపు అడుగులని, దీని విలువ రూ.4.5 లక్షల కోట్లు అని స్పష్టం చేసింది. దీనిలో స్టాక్ మార్కెట్లలో నమోదైన రీట్స్‌ల్లో మూడింటికి చెందినదే 110.7 మిలియన్ చదరపు అడుగులుగా ఉందని వివరించింది.

హైదరాబాద్ టాప్

ఆయా నగరాలపరంగా చూస్తే.. హైదరాబాద్‌లోని మొత్తం ఆఫీస్ స్పేస్‌లో దాదాపు 74 శాతం రీట్స్ ఆధ్వర్యంలోని ఆఫీస్ స్పేసే కావడం గమనార్హం. అలాగే ముంబై, పుణెల్లోగల ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌కు చెందినదే 50 శాతం. అయితే ఈ విషయంలో 24 శాతంతో కోల్‌కతా ఆఖర్లో ఉన్నట్టు వెస్టియన్ తెలియజేసింది. ఇక ఈ ఏడు ప్రధాన నగరాల్లో రీట్స్‌కున్న ఆఫీస్ స్పేస్‌లో 60 శాతానికిపైగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ-ఎన్సీఆర్‌లలోనే ఉన్నది. ఇదిలావుంటే భారతీయ రీట్ సంస్థల్లో 4 మాత్రమే స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయని, వీటి ఆధ్వర్యంలో అటు రిటైల్, ఇటు ఆఫీస్ మార్కెట్లలోని స్పేస్ 125 మిలియన్ చదరపు అడుగులని వెస్టియన్ ఈ సందర్భంగా తెలిపింది.

## అప్రిలియా ఆర్ఎస్ 457 ధర పెంపు




న్యూఢిల్లీ, తొలి అడుగు : స్పోర్ట్స్ బైక్ అప్రిలియా ఆర్ఎస్ 457 ధరను రూ.10 వేలు పెంచుతున్నట్లు పియాజియో వెహికల్ సంస్థ ప్రకటించింది. పెరిగిన ధరలు జనవరి నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటాలియన్ పియాజియో గ్రూపునకు చెందిన బ్రాండే అప్రిలియా. ప్రస్తుతం ఈ స్పోర్ట్స్ బైకు రూ.4.2 లక్షల ప్రారంభ ధరతో లభిస్తున్నది.

## 17 కోట్లకు విమాన ప్రయాణికులు



న్యూఢిల్లీ, తొలి అడుగు: దేశీయంగా విమానాలు ఎక్కేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 7 శాతం నుంచి 10 శాతం వృద్ధితో 16.4 కోట్ల నుంచి 17 కోట్లకు చేరుకునే అవకాశం ఉన్నదని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది. అలాగే విమానయాన సంస్థల నష్టాలు కూడా రూ.2-3 వేల కోట్ల స్థాయిలో ఉంటాయని వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో విమాన ప్రయాణికులు 5.3 శాతం ఎగబాకి 7.93 కోట్లకు చేరుకున్నారు. అలాగే అంతర్జాతీయ ప్రయాణికులు 16.2 శాతం చొప్పున అధికమయ్యారు.

ఆశాజనకం విమాన రంగం

దేశీయ విమానయాన రంగంపై ఇక్రా ఆశాజనక వృద్ధిరేటును ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండటంతో వచ్చే ఏడాది ఈ రంగం నిలకడైన వృద్ధిని నమోదు చేసుకోనున్నదని పేర్కొంది. ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కింజల్ షా మాట్లాడుతూ..ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో విమానయాన రంగం రూ.2 వేల కోట్ల నుంచి రూ.3 వేల కోట్ల స్థాయిలో నష్టాలను నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరలతో ఇబ్బందులు పడిన విమానయాన సంస్థలు గడిచిన రెండేండ్లగా ధరలు తగ్గడంతో లాభాలు మెరుగుపరుచుకుంటున్నాయని, మరోవైపు నిర్వహణ ఖర్చులు తగ్గించుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయన్నారు.ఈ ఏడాది తొలి ఎనిమిది నెలల్లో కిలో లీటర్ విమాన ఇంధన ధరలు 6.8 శాతం తగ్గి రూ.96,192గా నమోదయ్యాయి. మొత్తం నిర్వహణ ఖర్చుల్లో ఇంధనకోసం పెట్టే ఖర్చు 30 శాతం నుంచి 40 శాతంగా ఉంటుండగా, మరో నిర్వహణ ఖర్చులు 35-50 శాతం స్థాయిలో ఉంటున్నాయని తెలిపింది. వీటిలో విమానాల నిర్వహణ, చమురు, ఇంజిన్ మెంటనెన్స్ కూడా ఉన్నాయి.

## జీఎస్టీలో 35 శాతం శ్లాబ్!




న్యూఢిల్లీ, తొలి అడుగు: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) శ్లాబుల్లో కొత్తగా మరొకటి రాబోతున్నదా? ఇప్పుడున్న 5, 12, 18, 28 శాతం శ్లాబులకుతోడు ప్రత్యేకంగా గరిష్ఠ శ్రేణిలో మరో శ్లాబు ఉండబోతున్నదా? అంటే.. అవుననే సమాధానాలే కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందం.. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, వివిధ రకాల శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్‌పై 35 శాతం పన్ను వేయాలని ప్రతిపాదించింది మరి. ప్రస్తుతం ఇవన్నీ 28 శాతంలోనే ఉన్నాయి. ఇక సెస్సుతో కలిపితే పన్ను పోటు 57 శాతానికి చేరుతుండటం గమనార్హం. బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని మంత్రుల బృందం ప్రతిపాదిత జీఎస్టీ రేట్ల సర్దుబాట్లపై తాజాగా సమావేశమైంది. ఈ క్రమంలోనే ఆరోగ్యానికి హానికరమైన, సమాజాన్ని పెడదోవ పట్టించేవాటిపై (సిన్ గూడ్స్) పన్నులను పెంచాలన్న నిర్ణయానికి సభ్యులు వచ్చారు.

21న నిర్ణయం?

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో ఈ నెల 21న జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మంత్రుల బృందం చేసిన ఈ సిఫార్సులు చర్చకు రానున్నాయి. ఆపై తుది నిర్ణయం తీసుకునే వీలున్నది. అయితే పన్ను వసూళ్లను పెంచడంలో భాగంగానే ఆయా వస్తూత్పత్తులపై ఈ ట్యాక్స్ రేట్ల సర్దుబాట్లు అని సమాచారం. దీంతో ఖజానాను నింపుకోవడానికి భవిష్యత్తులో మరిన్ని వస్తూత్పత్తులను ఈ హై రేంజ్ కేటగిరీలోకే మోదీ సర్కారు తెస్తుందా? అన్న అనుమానాలూ తలెత్తుతున్నాయి.

పన్ను రేట్ల సర్దుబాట్లు

దుస్తులు, మరికొన్నింటిపైనున్న జీఎస్టీ మార్పులపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ క్రమంలోనే విలువనుబట్టి రూ.1,500దాకా 5 శాతం, రూ.1,500-10,000 మధ్య 18 శాతం, రూ.10,000పైన 28 శాతం పన్నులు వేయాలని మంత్రుల బృందం నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తున్నది. మొత్తం 148 వస్తూత్పత్తులు, సేవలపై ప్రస్తుతం పడుతున్న పన్ను రేట్లను సవరించాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. ఇప్పుడు అత్యధిక వస్తూత్పత్తులు, సేవలు 18 శాతం శ్లాబులోనే ఉన్న సంగతి విదితమే.

ఇదీ విధానం..

జీఎస్టీ విధానంలో నిత్యావసరాలకు పన్ను మినహాయింపు (0 శాతం) లేదా కనిష్ఠ శ్లాబు 5 శాతం పన్ను పడుతున్నది. అయితే లగ్జరీ, ఆరోగ్యానికి హాని కలిగించే, సమాజంపై చెడు ప్రభావం చూపే వాటిపై గరిష్ఠంగా 28 శాతం పన్ను ఉన్నది. వీటిలో ఖరీదైన కార్లు, మోటర్‌సైకిళ్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు వంటి కన్జ్యూమర్ డ్యూరబుల్స్, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, కొన్ని రకాల శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్, క్యాసినోలు, లాటరీ తదితర ఆన్‌లైన్ గేమ్స్ ఉన్నాయి. ఈ 28 శాతం పన్నుకుతోడు అదనంగా 22 శాతం సెస్సు కూడా ఉంటుంది. ఇక ప్రత్యేకంగా ముడి వజ్రాలు, రత్నాలపై పావు శాతం, బంగారంపై 3 శాతం జీఎస్టీ ఉన్నది. 2017 జూలై 1న జీఎస్టీని దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. వివిధ కేంద్ర, రాష్ట్ర పన్నులను కలిపి ఒకే దేశం, ఒకే పన్ను లక్ష్యంతో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం పరిచయం చేసింది. ఇందుకుగాను ఆదాయాన్ని నష్టపోతున్న రాష్ట్రాలకు పన్ను వసూళ్లలో వాటాలనూ ఇస్తున్నది.